SSC PUBLIC EXAMINATIONS - JULY 2020

SOCIAL STUDIES- (Telugu Version)

(Max. Marks:100)

Class: X                                                                                    Time:3-15 Hours

---

**సెక్షన్ - 1**

**సూచనలు:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు                                                  12X1=12

1. క్రిందివాటిలో భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న ప్రాంతం ఏది?

* త్రివేండ్రమ్     *కన్యాకుమారి     *చెన్నై

2. హింది వ్యతిరేక ఉద్యమం జరిగిన రాష్ట్రం ఏది?

3. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నకు జవాబు వ్రాయుము.

| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం | రష్యా విప్లవం | వర్సయిల్స్ సంధి | రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దాడి |
|---|---|---|---|---|
| 1914 | 1917 | 1919 | 1939 | 1942 |

**Q.** మొదటి ప్రపంచ యుద్ధం నుండి యుద్ధం ముగియక ముందే విరమించుకున్న దేశమేది ?

4. జీవనదులకు ఏవేని రెండు ఉదాహరణలు ఇవ్వండి

5. U.S.S.R ను విస్తరించి వ్రాయండి.

6. క్రింది ఆర్థిక రంగము ఎలాంటి ఉత్పత్తిని చేపట్టదు.

* ప్రాథమి రంగము     * ద్వితీయ రంగము     * తృతీయ రంగము

7. క్రింది ఇవ్వబడిన వాక్యాలలో సత్యమైనది ఏది?

i. సమాచార హక్కు చట్టము 200 లో చేశారు.

ii. ఈ చట్టము ప్రభుత్వానికి చెందిన రహస్య సమాచారాన్ని  ఇవ్వకూడదు.

* i. మాత్రమే సత్యము * ii. మాత్రమే సత్యము *i మరియు ii సత్యము

* పైవాటిలో ఏదీ కాదు.

8. క్రింది జంట వాక్యాలలో లోపించినదానిని పూరించుము.

* సారా వ్యతిరేక ఉధ్యమము : నెల్లూరు

* మైరా పైభీ ఉధ్యమము :

9. 2011 లో భారతదేశ అక్షరాస్యతా శతం.

* 65.38% * 53.86% * 74.04%

10. క్రింది వాటిలో తీవ్ర ఆర్థిక మాంద్యానికి చెందనిది.

* నిరుద్యోగిత పెరిగిపోవడం * ఉద్యోగిత పెరగడం * పారిశ్రామిక ఉత్పత్తి తగ్గిపోవడం

11. "భారత జాతీయ మిలిటరీని" స్థాపించినది ఎవరు?

12. క్రింది వాటిని పశ్చిమంనుండి తూర్పుకు అమర్చుము.

* అస్సాం * మధ్యప్రదేశ్ * గుజరాత్ * పశ్చిమబెంగాల్

## సెక్షన్ - 2

**సూచన:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 8X2=1

13. "అక్టోబర్ వేడికి" గల కారణాలేవి?

14. "జుగ్గిజోప్డి" కాలనీలు అనగానేమి.?

15. కార్బోహడ్రేట్స్ మనకు ఎలా ఉపయోగపడుతాయి?

16. భారతదేశానికి గల సరిహద్దులను పేర్కొనుము

17. మొదటి ప్రపంచ యుద్ధానికిగల తక్షణ కారణం ఏమిటి?

18. ఆధునిక చైనా నిర్మాత ఎవరు?

19. ఐక్యరాజ్యసమితిలో "వీటో" కలిగిన దేశాలేల పేర్లు వ్రాయుము.

20. 'పాకిస్తాన్' అను పేరుపెట్టినది ఎవరు?

**సెక్షన్ - 3**

**సూచన:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 8X4=32

21. నదుల అనుసంధానంవల్ల కలిగే సాంఘిక- ఆర్థిక ప్రభావాలేవి?

22. హిమాలయాలు ప్రస్తుతమున్న స్థితిలో లేకుంటే భారత ఉపఖండంలో ఎలాంటి వాతావరణ పరిస్థితులు నెలకొనేవి?

23. క్రింది బార్ డయాగ్రాంను గమనించి క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.




ప్రశ్నలు:

i. ఎంతశాతం గ్రామీణ ప్రజలు కావలసినంత కాలరీల కంటే తక్కువ కాలరీల ఆహారం తీసుకుంటున్నారు.

ii. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తక్కువకాలరీలుగల ఆహారం తీసుకోవడానికి కారణాలు పేర్కొనుము.

24. మానవునియొక్క జీవనవిధానం పర్యావరణాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నది?

25. దేశవిభజన సామాన్య ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? విభజన తరువాత జరిగిన వలసలకు రాజకీయ ప్రతిస్పందన ఏమిటి?

26. ఓజోను పొర క్షీణించడం అనగానేమి? దాని ప్రాభావం ఏమిటి?

27. దిగువ ఇచ్చిన చిత్రాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానములను వ్రాయుము.




ప్రశ్నలు:

i. భారతదేశం ప్రక్కనున్న ఏదేశాన్ని జపాన్ ఆక్రమించిది?

ii. చైనాలోని ఏ ప్రాంతం జపాన్ అధీనంలో ఉంది?

28. సర్దార్ వల్లబాయ్ పటేల్ ను "ఉక్కుమనిషి" అంటారు. దీన్ని నీవు ఎలా అభినందిస్తావు?

**సెక్షన్ - 4**

**సూచనలు:** 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయుము

2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.

3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. 5X8=40

29. భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితి మార్పులు ఏవిధంగ కారణమవుతాయి? భూగోళం వేడిని తగ్గించడానికి కొన్ని చర్యలను సూచించండి.

లేదా

ఆర్థిక కార్యాకలాపాలను ఎన్ని విధాలుగా విభజిస్తారు. వివరించండి.

30. ఇచ్చిన పేరాను చదివి అర్థంచేసుకొని వ్యాఖ్యానించండి

---

ప్రంపంచీకరణ అనేది రెండువైపులాపదునైన కత్తిలాంటిది. ఒకవైపు బహుళజాతి సంస్థలను ప్రోత్సహిస్తునే, రెండవవైపు స్థానికి ఉత్పత్తులను మరియు మార్కెట్లను నిరుత్సాహ పరుస్తుంది. కానీ ప్రపంచీకరణ లేకుండా అంతర్జాతీయ వాణిజ్యరంగంలో రాణించలేము

---

ప్రశ్న: ప్రపంచీకరణ మరియు దాని ప్రభావాలను వివరించండి.

లేదా

"పట్టణీకరణ పెరగడం అనగా ప్రజలకు అవకాశాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వంటివి ఒకటేకాదు. దానివల్ల ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయి."

ప్రశ్న : పట్టణీకరణ పరిణామాలపై మీ అభిప్రాయాలు తెల్పండి.

31. క్రింది పటాన్ని గమనించండి. దిగువ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.




*రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

i. రాజ్యాంగం అమలులోకి వచ్చిననాటినుండి నేటివరకు ఎన్ని రాజ్యాంగ సవరణలు చేశారు?

ii. ఏ దశాబ్దంలో ఎక్కువ రాజ్యాంగ సవరణలు చేశారు?

iii. ఏ దశాబ్దంలో తక్కువ రాజ్యాంగ సవరణలు చేశారు?

iv. 2001 - 2013 మధ్యకాలంలో జరిగిన రాజ్యాంగ సవరణలెన్ని?

లేదా

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగేరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

32. భారతదేశంలో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికలను గూర్చి వ్రాయుము. **(లేదా)**

"నేడు ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనది పర్యావరణ కాలుష్యం. పర్యావరణకాలుష్యానికిగల కారణాలు మరియు ఫలితాలనుగూర్చి వ్రాయండి."

33. భారతదేశపటంలో క్రింది ప్రాంతాలను గుర్తించండి.

i. K2 శిఖరము  ii. భారతదేశ ఎడారి  iii. చోటానాగపూర్ ప్లాటు  iv. అరుణాచల్ ప్రదేశ్

లేదా

ప్రపంచదేశాలలో జరిగిన సామాజిక ఉద్యమాల ప్రాంతాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

i. నర్మదా బచావో ఆందోళన  ii. పౌరహక్కుల ఉద్యమం

iii. మానవ హక్కుల ఉద్యమం  iv. గెరిల్లా యుద్ధం